1

# తిరుగుబాటు జనులపై నేరారోపణ

## (యెషయా 1)

> ఉజ్జియా యోతాము ఆహాజు హిజ్కియాయను యూదారాజుల దినములలో యూదాను గూర్చియు యెరూషలేమును గూర్చియు ఆమోజు కుమారుడగు యెషయాకు కలిగిన దర్శనము.

ఈ దర్శన గ్రహీత ఆమోజు కుమారుడైన యెషయా అంటూ 1:1లో చెప్పబడినది. ఈ ప్రవచనం క్రొత్త నిబంధన రచయితలైన ఐదుగురు వ్యక్తులతో ఇరువదినాల్గు సార్లు[1] ప్రస్తావించబడినది: మత్తయి, మార్కు, లూకా, మరియు పౌలు. బహుశ యెషయా యెరూషలేము వాసిగావుంటూ రాజులకు బాగా పరిచయమైన వ్యక్తిగా ఉండియుండవచ్చు, ముఖ్యముగా హిజ్కియా రాజుకు. అతనికి వివాహమయింది (8:3) అతనికి ఇద్దరు కుమారులు మొదటి వాని పేరు షెయార్యాషూబు (7:3) మరియు రెండవ వానిపేరు మహేరు షాలాల్ హాష్‌బజ్ (8:3).

"దర్శనము" అనే నామమవాచకము "చూచుట" అను క్రియ హెబ్రీ మూల భాషలో *chazah* అనే పదం నుండి గ్రహించబడినది. ఈ మాటకు ఎలాంటి అర్థం వస్తుందంటే, "దేవుని ద్వారా సత్యము వెల్లడి అయినది, అది కేవలం దర్శనం ద్వారానే అన్న అవసరతలేదు గాని అస్వాభావికంగా వెల్లడిచేయబడినది అని అర్థం."[2] అంటే ప్రవక్తకు ఉన్న దైవ జ్ఞానాన్ని అనగా ప్రభువు యిచ్చిన పరిజ్ఞానమువల్ల అన్న దానికి సమానంగావుంది. Edward J. Young అనునతడు "దర్శనము" అంటూ 1వ వచనంలో చెప్పబడిన మాట "ప్రవచనం యొక్క అస్వాభవికతను" స్పష్టం చేస్తున్నది అంటున్నాడు "ఇది మానవ ఉద్దేశం కాదు లేదా మానవ అభిప్రాయం లేదా యెషయా మానసిక ప్రవృత్తినిబట్టి సమతుల్యమైనది కాదు గాని అది కేవలం దేవుడు యెషయాకు స్వయంగా వెల్లడి చేసిన వైనం. ..."[3] ఇక్కడ ఈ పుస్తకాన్ని "దర్శనం" అని సంక్షిప్తంగా చెప్పబడటం అనేది ప్రవక్తల్లో చాలా అరుదైనది. ఇలాంటి పదజాలం ప్రారంభ వచనంలోనే కనబడునది యెషయా, ఓబద్య గ్రంథాల్లోనే.

"యూదా మరియు యెరూషలేము" అనే మాటలు యెషయా యూదాలోని దక్షిణ ప్రాంతంలో చేస్తున్న పరిచర్యను చూపుటకు భౌగోళిక చిత్రపటంగా నిర్దేశిస్తున్నాయి. ప్రవక్త దర్శనం ఈ చిన్న సామ్రాజ్యానికి కేంద్రీకృతమై ఉండడము మనం ఇట్టే గమనిస్తున్నాము. దేవుని ప్రణాళిక ఆయన శ్రద్ధలో ఒక భాగంగావున్న ఈ బైబిలు ప్రపంచాన్నంతటిని యెషయా చూస్తున్నాడు (యెషయా 26:9; 34:1).

"ఉజ్జియా యోతాము, ఆహాజు మరియు హిజ్కియా పరిపాలనా కాలంలో"[4] అన్న పదజాలం యెషయా ఏ సంవత్సరం అనగా క్రీ.పూ. 739లో ప్రవచించడం చేశాడన్న కాలాన్ని స్పష్టంగా నిర్ణయిస్తు మన కందిస్తుంది (ఉజ్జియా మరణించిన సంవత్సరమది; 6:1) తర్వాత హిజ్కియా పరిపాలించిన కాలంలో, హిజ్కియా మరణించినది క్రీ.పూ. 686 ఉజ్జియా

యొక్క పేరు మూడు పర్యాయములు ఈ గ్రంథములో ప్రస్తావించబడింది (1:1; 6:1; 7:1), మరియు యోతాము పేరు రెండు సార్లు (1:1; 7:1). "ఇక్కడ ఆహాజు మరియు హిజ్కియాలు యెషయా యొక్క సందేశానికి అద్దం పడుతున్నాయి. ఆహాజుకున్న విశ్వాస రహిత స్వభావం మరియు నిర్దేవత్వం పట్ల మహా మక్కువ చేసుకున్న బాంధవ్యం అనేవి మహా గొప్ప విపత్తుకు దారితీశాయి. హిజ్కియా కనుబరచిన గొప్ప విశ్వాస విధానం దేవుని యొక్క విమోచన, మరియు ఆశీర్వాదాలకు ఆస్కారమైంది."[5]

## దేశముపై తప్పుమోపుట (1:2–15)

పరిశుద్ధ దేవునికి వ్యతిరేకంగా పాపం చేయడం ద్వారా దేశం ఎంత ఘోరం చేసిందో అంటూ తప్పుమోపడం యెషయా మాట ద్వారా వ్యక్తం చేయబడింది. పరిపాలకులు వారివారి ప్రజలు ప్రభువుముందు అపరాధ భావంతోయున్నారు.

### సమస్యకు మూలం (2, 3 వచనాలు)

> యెహోవా మాటలాడుచున్నాడు
> ఆకాశమా, ఆలకించుము; భూమీ, చెవియొగ్గుము.
> "నేను పిల్లలను పెంచి గొప్పవారినిగా చేసితిని
> వారు నామీద తిరుగబడియున్నారు.
> ఎద్దు తన కామందు నెరుగును గాడిద సొంతవాని
> దొడ్డి తెలిసికొనును
> ఇశ్రాయేలుకు తెలివి లేదు నా జనులు యోచింపరు."

"కుమారులు" (2 వచనం) అనబడిన మాట మూల భాషలో ఎంతో గంభీరమైన భావంతో వాడబడినది. ఇశ్రాయేలు ప్రభువుపై "తిరుగుబాటు" చేశారు. *Pasha'* అనేమాట "ఆజ్ఞ ఉల్లంఘన" అనే అర్థంతో తరచుగా తర్జుమా చేయబడింది (1:28), కాని మూలార్థమునుబట్టి చూస్తే తిరుగుబాటు చేయుట అని అర్థం వస్తుంది. ప్రవక్తలు దీనిని ఈ విధంగా వాడుతూ, ఇశ్రాయేలు యూదాల పాపాన్ని ఎలుగెత్తి ఖండించడం జరిగింది (ఆమోసు 1:3, 6, 9, 11, 13; 2:1, 4, 6; యిర్మీయా 2:8; యెహెజ్కేలు 18:31; హోషేయ 8:1; జెఫన్యా 3:11). Norman Snaith అనునతడు యిలా అంటున్నాడు,

> పదానికి అర్థం, "తిరుగుబాటు" దీన్ని తప్పకుండ ఈ విధంగానే అనువాదం చేయవలెను. ఎందుచేతనంటే సెప్టువజెంటే ప్రచురణ దీన్ని స్థిరపర్చుచున్నది కాబట్టి. తర్వాత ఈ తర్జుమాలు రాను రాను మారుతూ వచ్చాయి. గ్రీకు బైబిల్లో *pesha',* అనే పదాన్ని ఎనిమిదవ శతాబ్దపు ప్రవక్తలు ఎలా ఉపయోగించారో ఆ భావం పోకుండ దాన్ని ఉన్నదున్నట్లు అనువదించారు. వారు దీన్ని అనువదించడంతో ఒక్క విషయాన్ని విసర్జించారు (యెషయా 1:28). వారు దాన్ని ఎలా అనువదించారనగా *asebeia* (నామవాచకం) మరియు *asebeo* (క్రియ) అంటే అర్థమేమంటే "దేవునికి వ్యతిరేకంగా" అని.[6]

*Pesha',* ఈ మాట "పాపము" ("ఆజ్ఞను అదికమించుట") అది ఎంతో కఠినమైన మాట. అది తిరుగుబాటు అనే మాటకు తర్జుమాగావున్నది. ఎవరైతే నిజమైన దేవుని ఆరాధించక వేరువేరు దేవుళ్ళను దేవతలను ఆరాధిస్తూ పాపం చేసినవారు అపరాధ భావనతో జీవిస్తున్నారు

(ఆమోసు 2:4; యెషయా 46:7, 8 చూడు). నిజంగా వారు తిరుగుబాటుదారులే, వారు దేవుని ఆజ్ఞలను అనుసరించడానికి నిరాకరించారు సుమా! ఆయన ఇచ్చే రక్షణను, ప్రేమను, కరుణను నెట్టివేశారు.

"ఇశ్రాయేలు" మరియు "నా ప్రజలు" ఈ రెండు పదాలు (3 వచనం) ఎంతో సమాంతరంగా మూల భాషలో యెషయా ఉన్నదున్నట్టు తన ప్రారంభ వచనంలోనే వారి మీద తప్పుమోపుతు వారు చేస్తున్న భయంకరమైన పాపం అని నొక్కి వక్కాణించాడు. ఇది ఎలా ఉందంటే అతడు వారిని నిలువబెట్టి వారి పాపాలను బట్టి నేరారోపణ చేస్తున్నట్లుగా ఉన్నది. ఇక్కడ ఆ దేశ సమస్య ఎలావుందంటే వారు వారి పాపాన్ని "ఎరిగి" యుండక లేదా "అర్థంచేసుకోలేక" పోవడమే. వారు పాపాలు దేవుని జ్ఞానానికి వ్యతరేకంగా ఉన్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం దేవుడు యెషయా ద్వారా ఉత్తర ఇశ్రాయేలు ప్రజలు చేస్తున్న పాపాల గురించి గట్టిగా హెచ్చరించాడు:

> నా జనులు జ్ఞానములేనివారై నశించుచున్నారు. నీవు జ్ఞానమును విసర్జించుచున్నావు గనుక నాకు యాజకుడవు కాకుండ నేను నిన్ను విసర్జింతును; నీవు నీ దేవుని ధర్మశాస్త్రము మరచితివి గనుక నేనును నీ కుమారులను మరతును (హోషేయా 4:6).

ఇశ్రాయేలు దేవుణ్ణి "తెలుసుకోలేదు." Eberhard Baumann అనే అతడు హెబ్రీ మూల భాషనుండి వచ్చిన *yada'* అనే మాటపై ఎంతో అద్భుతమైన పఠనము చేశాడు. అతడు ఈ మాటలోని అంతర్గతమైన అనుబంధ భాందవ్యాలను గురించి ఎంతో నొక్కి వక్కాణించాడు:

> ఇక్కడ *yd'* అనే పదం వ్యక్తిగత అనుబంధానికి సంక్షిప్తంగావుంది. ఎంతో అనుబంధాన్ని చనువును కనబరుస్తూ యిద్దరి కలయికను వ్యక్తం చేస్తుంది. ఇక్కడ ఒకరికొకరికి మధ్య అవగాహన జ్ఞానాన్ని గ్రహింపును మాత్రమేగాక ఎంతో అత్యధికమైన గౌరవం, ప్రేమ, ఆప్యాయతలు, మంచి పనులు, సేవలు అనే విషయాలను వ్యక్తం చేస్తున్నాయి. అందుచేత ఈ హెబ్రీ పదం ఒకరిపట్ల ఉన్న ప్రేమ మాత్రం కాదు. వారి పట్ల గౌరవం, ప్రేమ, వ్యక్తిగత శ్రద్ధను కనుబర్చడాన్ని గురించి చెబుతుంది.[7]

ఎవరైతే దేవున్ని తెలుసుకోవటానికి నిరాకరిస్తారో అప్పుడే పాపము ప్రారంభమవుతుంది (రోమీయులకు 1:18-32). ఇది వారు చెరలోనికి వెళ్లడానికి కారణం అయింది (యెషయా 5:13). పేతురు కూడ ఒకసారి యిలా అన్నాడు. క్రైస్తవులనబడినవారు క్రీస్తు యొక్క జ్ఞానంలో నింపబడియున్నారు (ఆత్మీయంగా) (2 పేతురు 1:2, 3).

## నేరారోపణ (4 వచనం)

> పాపిష్ఠి జనమా, దోషభరితమైన ప్రజలారా,
> దుష్టసంతానమా, చెరుపు చేయు పిల్లలారా, మీకు శ్రమ.
> వారు యెహోవాను విసర్జించియున్నారు
> ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ దేవుని దూషింతురు
> ఆయనను విడిచి తొలగిపోయి యున్నారు.

ప్రవక్త నాల్గు నామ వాచకాలను వాడుతు అది ఎవరికి చెందిందో వారు గ్రహించునట్లుగా చేశాడు: "దేశము," "ప్రజలు," "సంతానము" మరియు "కుమారులు." ఇంకొక నాలుగు

మాటలు కూడ వారియొక్క దారుణమైన పరిస్థితిని తెలియజేస్తాయి: "పాప భూయిష్టం," "నేరములు," "చెడు చేయువారు" మరియు "అవినీతిపరులు." "పాపం" అనే మాట "గురి తప్పడం" అనే భావం. అనగా దేవుడు ఉద్దేశించిన గురిని, గమ్యాన్ని వారు చేరుకోలేక పోతున్నారు అని. అది ఆయన తన పిల్లలను గూర్చి ఉద్దేశించినది. మానవుడు దేవుని పోకగా చేయబడ్డాడు కాబట్టి దేవుని చట్టాలను గురించి జీవించాలి. ఏవిధంగానైనా ఈ విధాన్ని తప్పిపోతే ఉద్దేశానికి "విఫలుడౌవుట" లేదా "గురితప్పుట" ఇది సరిదిద్దబడవలెను.

"నేరము" అంటే "వాగుట" లేదా (కుంచితమైన) అని అర్థం. ఇలాంటి మాటను యెషయా గ్రంథంలో ఇరవయయ్యిదు (25) సార్లు పేర్కొనబడినది, ఇక్కడ "దుష్టులు" అనే మాటను Robert Girdlestone అనే అతను "చెడు కార్యములు చేయువారు తద్వారా వచ్చిన ఫలితాలు అనే ఒక్క మాటలో సంక్షిప్త పరుస్తున్నాడు."[8] "చెడుగా వ్యవహరించుట" అనే పదజాలం నీతియుక్తమైన బాధ్యత అని అర్థం చెబుతుంది.

"ఇశ్రాయేలు పరిశుద్ధుడు" అనునది దేవుని స్వభావ లక్షణాలను గురించి యెషయా వివరించునది, ఇది 25 సార్లు ఈ గ్రంథంలోను, 12 సార్లు (1–39) వరకు మరియు 13 సార్లు, 40వ అధ్యాయంనుండి 66వ అధ్యాయం వరకు పేర్కొనబడింది. దీనికి తోడుగా "యాకోబు యొక్క పరిశుద్ధుడు" అని కూడ పేర్కొనబడింది (29:23; 40:25), "పరిశుద్ధుడైనవాడు" అని కూడ వాడబడింది (10:17; 43:15; 49:7), మరియు "పరిశుద్ధుడు" (6:3; 57:15). లేవీయకాండంలో దేవుని పరిశుద్ధతను గురించి ఎలా వివరించబడిందో దాన్ని ప్రతివారు చదువ వలసివున్నది. దేవుడు యిలా అన్నాడు, "మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను" (లేవీయకాండము 19:2బి). దేవుని ప్రజలు సమస్త బాంధవ్యాలను కట్టుకొనుటకు పరిశుద్ధత మీద ఆధారపడియుంటారు. అదే దేవునితో వారికున్న బాంధవ్యాన్ని స్పష్టం చేస్తుంది. ఎందుచేతనంటే ఆయన *ఎవరో* మనమెవరమో మనం *ఎలాంటి* వారం కాబోతున్నామో అన్న విషయాలన్ని ఇక్కడ ఇమిడివున్నాయి. ఇది 6వ అధ్యాయంలో ఎంతో వివరణాత్మకంగా చెప్పబడి వున్నది. యెషయా దేవుని ఒక పరిశుద్ధునిగా చూశాడు మరియు తన యొక్క అసమర్థతను గ్రహించగలిగాడు. దేవుడు తనను శుద్ధిచేయాలన్న ఆవశ్యకతను తెలుసుకున్నాడు (6:5).

దేవుని ప్రజలపై ఇది ఎంతో గొప్ప నేరారోపణ సుమా! Eugene Peterson అతని సమకాలిన భాషలో దేవుడు యిలా చెప్తాడని తెలుపుతున్నాడు, "నా ప్రజలు నన్నొదిలి వెళ్లారు, వారి దేవుని, పవిత్ర ఇశ్రాయేలుని వదిలివెళ్ళారు, మరల తిరిగి వెనక్కి చూడలేదు" (1:4).[9]

**రోగ పీడిత ప్రజలు (5, 6 వచనాలు)**

> నిత్యము తిరుగుబాట చేయుచు
> మీరేల ఇంకను కొట్టబడుదురు?
> ప్రతివాడు నడినెత్తిని వ్యాధి కలిగి యున్నాడు
> ప్రతివాని గండె బలహీనమయ్యెను.
> అరకాలు మొదలుకొని తలవరకు స్వస్థత కొంచెమైనను లేదు.
> ఎక్కడ చూచినను గాయములు దెబ్బలు పచ్చి పుండ్లు
> అవి పిండబడలేదు కట్టబడలేదు తైలముతో మెత్తన చేయబడలేదు.

ఇశ్రాయేలు యొక్క నిర్దేవత్వాన్ని యెషయా 5వ వచనం వివరించడం ప్రారంభిస్తూ ఒక వ్యక్తి కొట్టబడి, గాయపర్చబడి ఎలాంటి వైద్య సహాయం లేకుండా పడివున్న రీతిగా ఇశ్రాయేలు ఉన్నారని యెషయా వ్యక్తం చేస్తున్నాడు. తల అనేది మనస్సుకు సంబంధించినది లేదా ఇశ్రాయేలు నాయకులతో పోల్చబడినది. హృదయం అనేది భావోద్రేకాలకు సింహాసనంగా పేర్కొనబడింది. తర్వాత ప్రజలు ప్రభువుతో వ్యతిరేకతను కనపర్చుచు ఎంతో దుస్థితిలోవున్నట్లు తెలియబడుతుంది. Paul Butler అనునతడు యిలా అంటున్నాడు "నీవు చెడును *ఆలోచిస్తూ మంచిగా* ఉండలేవు సుమా" అంటున్నాడు.[10]

John N. Oswalt అనునతడు "ఈ మాటలు 6వ వచనంలో యుద్ధంలో గాయపడిన వారి గురించి ప్రస్తావిస్తున్నాడు: అతని ఉద్దేశంలో రోగపీడిత ప్రజలంటే వీరే: స్లాష్ గాయాలు (*pesa'*), చీల్చబడిన (*habbura*), రక్తస్రావపు గాయాలు (*makka teriya*)."[11] ఇది వాస్తవం అయిన సరైన ఊహాత్మక వివరణ ఎందుచేతనంటే ఇశ్రాయేలైన ప్రజలు అతి త్వరలో ఇలాంటి అనుభవానికి రాబోతున్నారు.

## రోగ పీడిత దేశము (7-9 వచనాలు)

> మీ దేశము పాడైపోయెను
> మీ పట్టణములు అగ్ని చేత కాలిపోయెను
> మీ యెదుటనే అన్యులు మీ భూమిని తినివేయు చున్నారు.
> అన్యులకు తటస్థించు నాశనమువలె అది పాడైపోయెను.
> ద్రాక్షతోటలోని గుడిసెవలెను దోసపాదులలోని పాకవలెను ముట్టడి వేయబడిన పట్టణమువలెను
> సీయోను కుమార్తె విడువబడియున్నది.
> సైన్యములకధిపతియగు యెహోవా బహు కొద్దిపాటి శేషము మనకు నిలుపని యెడల
> మనము సొదొమవలె నుందుము గొమొఱ్ఱాతో సమాన ముగా ఉందుము.

ఇక్కడ రచయిత యూదా రాజ్యంపై రానైయున్న బీభత్సవాన్ని గురించి ప్రవచనాత్మకంగా పలుకుతున్నాడు. ఈ నల్లని మేఘాలు యుద్ధ విధానంలో తూర్పు ఆకాశంపై కమ్ముకుంటున్నాయి. ఆ సమయంలో అష్షూరు వారు తూర్పు ఇశ్రాయేలుల రాజ్యాలకై దండెత్తడానికి సిద్ధంగా ఉన్నారు. వారు ఆ దేశాన్ని ధ్వంసం చేసి ఆ ప్రజలను ఆయా దేశాలకు చెదరగొట్టడం సంభవిస్తుంది. యూదా పట్టణాలన్ని నిర్మానుష్యం అవుతాయి. యెరూషలేము నాశనం అవుతుంది. భవిష్యత్తు అంతాకూడ ఎంతో దయనీయంగా తయారవడానికి సిద్ధంగావుంది. వారికున్న నిరీక్షనంత కూడ ప్రభువే.

7వ వచనంలో చెప్పబడిన రీతగా "క్రొత్తవారు," "పరదేశులు." ఇలాంటి ప్రజలు దేశం మీద గాని దాంట్లోని ప్రజల మీదగాని ఎలాంటి కరుణ చూపటం లేదు. యుద్ధం ఎల్లప్పుడు చెలరేగుతుంది. ఎంతో నష్టాన్ని దుఃఖాన్ని కొనితెస్తుంది, ఎంతో మంది వ్యాఖ్యాన కర్తలు "దీన్నంతటిని గమనిస్తూ" ఇది లేవీయకాండం 26వ అధ్యాయం, ద్వితీయోపదేశకాండము 28 అద్యాయంలో చెప్పబడిన అవిధేయతవల్ల జరిగే పరిణామాలు ఎలా ఉంటాయో వివరించినట్లు ఉన్నాయని వ్యక్తం చేస్తున్నారు.

"సీయోను కుమారి" (8 వచనం) అనునది యెరూషలేము పట్టణాన్ని సూచిస్తున్నది

(10:32; 37:22; 52:2). యెషయా ఈ పట్టణం యొక్క దుర్దశను వివరించుటకు రెండు విధాలైన వ్యవసాయక ఉపమానంలోను వినియోగిస్తున్నాడు. ద్రాక్షవనంలోని గుడిసె మరియు దోసకాయల పొలంలోని పాక, ఇవి రెండు తాత్కాలికంగా కోత సమయంలో వాడుకోబడే పనిముట్లు. ఒకసారి పంట కోయబడిందంటే ఇక వాటిని ఎవరు పట్టించుకోరు. ఇక పనికిరారు కూడ, మూడవ విధానం అయిన ఉపమానం ఆ పట్టణం పట్టుబడుతుందని తెలియజేయటానికి అతడు వాడుకుంటున్నాడు. “పట్టుబడుట” అనే మాటకు “ముట్టడి” అని కూడ అనువాదించవచ్చు. పూర్వ కాలం సైన్యాలు పట్టణాలను చుట్టు ముట్టడించేవారు. అది ఎలావుంటుందంటే పట్టణంలోనుండి ఏ ఒక్కరు బైటకు వెళ్ళకుండ ఏ ఒక్కరూ లోపల ప్రవేశింపకుండ పగడ్బందీగా చేసేవారు. అది ఎంతవరకు కొనసాగేదంటే లోపలి వారు ఆకలితోను దప్పికతోను అలమటిస్తూ ఇక తప్పనిసరిగా లొంగి పోవలసివచ్చేది. కొన్ని కొన్నిసార్లు పట్టణం యొక్క గేటుల వద్ద ప్రహరీగోడలచుట్టు నిలిచి లొంగిపోవలసిందిగా వత్తిడి చేసేవారు.

“సైన్యములకధిపతియగు ప్రభువు” అన్నదానిలోని విభిన్నములు (9 వచనం; చూడు రోమీయులకు 9:29). ఈ మాట ఈ గ్రంథంలో దాదాపు 60 సార్లు ప్రస్తావించబడినది. ఇది మిలిటరీ పరిభాషలో చెప్పాలంటే శత్రువులపై తీర్పు ప్రకటించడానికి దేవుని శక్తియైయున్నది (1:24; 5:16; 10:16; 14:24; 29:6) మరియు నమ్మకస్తులైన శేషాన్ని విమోచింపబడడం (5:16; 9:7; 25:6; 37:32; 54:5). మన దేవుని సర్వశక్తిమంతుడైనప్పుడు ఏవ్యక్తిగాని ఏపరిస్థితిగాని ఆయన ఉద్దేశం నెరవేరకుండ అడ్డుకోలేవు. రాబోవుచున్న విపత్తు చూస్తే కేవలం మనం ప్రభువులోని భద్రతతో నిలిచియుండగలం. ఆయనే మన ఆశ్రయము. అలాకానట్టయితే సొదొమా గొమొఱ్ఱాలపై దేవుని ఉగ్రత దిగివచ్చి ఎలా బీభత్సవాన్ని సృష్టించిందో అలాగే జరిగియుండేది (ఆదికాండము 19).

## “రోగపూరిత” ఆరాధన (10–15 వచనాలు)

సొదొమ న్యాయాధిపతులారా, యెహోవామాట ఆల కించుడి.
గొమొఱ్ఱా జనులారా, మన దేవుని ఉపదేశమునకు చెవి యొగ్గుడి.
యెహోవా సెలవిచ్చిన మాట ఇదే
– విస్తారమైన మీ బలులు నాకేల?
దహనబలులగు పొట్టేళ్లును
బాగుగా మేసిన దూడల క్రొవ్వును నాకు వెక్కస మాయెను
కోడెల రక్తమందైనను గొఱ్ఱెపిల్లల రక్తమందైనను మేక పోతుల రక్తమందైనను నాకిష్టములేదు.
నా సన్నిధిని కనబడవలెనని మీరు వచ్చుచున్నారే
నా ఆవరణములను త్రొక్కుటకు మిమ్మును రమ్మన్న వాడెవడు?
మీ నైవేద్యము వ్యర్థము
అది నాకు అసహ్యము పుట్టించు ధూపార్పణము
దాని నికను తేకుడి
అమావాస్యయు విశ్రాంతి దినమును సమాజకూట ప్రకటనమును జరుగుచున్నవి
పాపులగుంపుకూడిన ఉత్సవసమాజమును నే నోర్చజాలను.
మీ అమావాస్య ఉత్సవములును నియామక కాలములును నాకు హేయములు

అవి నాకు బాధకరములు వాటిని సహింపలేక విసికియున్నాను.
మీరు మీ చేతులు చాపునప్పుడు మిమ్మును చూడక నా కన్నులు కప్పుకొందును
మీరు బహుగా ప్రార్థనచేసినను నేను వినను
మీ చేతులు రక్తముతో నిండియున్నవి.

ప్రజల పై ఎలాంటి నేరారోపణ చేయబడినదో అలాగే వారి ఆరాధనలు కూడ ప్రభువు యొక్క నిందకు గురైనాయి. ఈ వాక్య భాగంలో ప్రస్తావించబడిన ఆరాధనలోని ప్రతి మలుపు ప్రతి భాగం *దేవుడు ఆజ్ఞాపించబడింది* మాత్రమే. ఇదిగో ఫలాని సీనాయి పర్వతం మీద మోషేకు దేవుడు ఆజ్ఞాపించాడో దానికి విరుద్ధంగా చెప్పాడా? ముమ్మాటికి కాదు సుమా! చివరి శతాబ్దపు పాత నిబంధన పండితులు కొందరు బలి అర్పణ ఆరాధనకు ఈ ప్రవక్తలు వ్యతిరేకులు అంటూ వారిని నిందించారు. ఇలాంటి ఆరాధన యిటీవల ప్రవేశపెట్టబడిందని పండితుల నమ్మకం. యిది పరిశుద్ధాత్మ ప్రవక్తల ద్వార చెప్పినవాటిని గ్రహించనందున కలిగింది. ఆరాధన కార్యములను ఖండించలేదు కాని ఆరాధించే ఇశ్రాయేలియుల తప్పుడు వైఖరి ఖండించబడింది.

యెషయా యెరూషలేము ప్రజలను ఎంతో హేళనగా సంబోధించినట్లు కనబడుతుంది. ఎందుకంటే వారిని సొదొమా గొమొఱ్ఱాల నివాసులుగా చెబుతున్నాడు కాబట్టి (10 వచనం). వ్యాఖ్యాన కర్తలు అంతయు చెడిపోయినదని అంత దుష్టత్వములని వ్యాఖ్యానించారు.[12]

11 వచనంలో వేషధారునతో కూడిన ఆరాధనకు ప్రభువు విసుగుదల వ్యక్తంచేస్తున్నాడు. ఎందుకు ఆయన యిలా అంటున్నాడు "ఇక చాలు ఇక చాలు; దీంట్లో నేను ఆనందించుట లేదు."

"నా యొక్క మందిర ఆవరణంలోనికి మిమ్మల్ని ఎవరు రమ్మన్నారంటు" దేవుడు ప్రశ్నిస్తున్నాడు (12 వచనం). ఇది ఎంతో పెద్ద గుంపు దేవుని మందిరంలోనికి వస్తూ బలి అర్పించడానికి పశువులను అనగా, పొట్టేళ్లను, క్రొవ్విన ఎద్దులను, గొఱ్ఱె పిల్లలను, మేకలను యెరూషలేము దేవాలయంలోనికి తీసుకొని వచ్చి పరిశుద్ధ ప్రాంగాణంలో తొక్కిసలాటలాడారు అన్న దానికి సూచనగా ఉన్నది.

"మీ నైవేద్యము వ్యర్థము అది నాకు అసహ్యము పుట్టించు ధూపార్పణము" (13 వచనం) ఇక్కడ దేవుడు వారిపై నిందారోపణ చేస్తున్నాడు. ఇక్కడ ఈ మాటల ద్వారా అది వ్యక్తం చేయబడింది. "పాపము," "పరిశుద్ధత" అను మాటలు వాస్తవానికి ఈ రెండు మాటలకు ఎలాంటి పొందిక లేదు. తర్వాత ప్రజలు ఆరాధించటం దేవున్ని కించపరచినట్టుగా ఉంది. ఎందుచేతనంటే వారి పాపకార్యాలు దానికి అడ్డువచ్చాయి. కాబట్టి ప్రభువు ఇదే నిందను ఉత్తర రాజ్యాలపై ఆమోసు ప్రవక్త ద్వారా వ్యక్తం చేస్తున్నాడు:

మీ పండుగ దినములను నేను అసహ్యించుకొనుచున్నాను;
వాటిని నీచముగా ఎంచుచున్నాను;
మీ వ్రత దినములలో కలుగు వాసనను నేను ఆఘ్రాణింపనొల్లను.
నాకు దహనబలులను నైవేద్యములను మీరర్పించినను
నేను వాటిని అంగీకరింపను;
సమాధాన బలులుగా మీరర్పించు క్రొవ్విన పశువులను
నేను చూడను.

మీ పాటల ధ్వని నాయొద్దనుండి తొలగనియ్యుడి,
మీ స్వరమండలముల నాదము వినుట నాకు మనస్సులేదు.
నీళ్లు పారినట్లుగా న్యాయము జరుగనియ్యుడి,
గొప్ప ప్రవాహమువలె నీతిని ప్రవహింపనియ్యుడు (5:21–24).

దేవుడు యూదాతో యిలా అంటున్నాడు, “మీ అమావాస్య ఉత్సవములును నియామక కాలములును నాకు హేయములు” (14 వచనం). వారు ఆయనకు ఎంతో భారంగా ఉన్నారు. ఈ మాటలు మతపరంగా అన్ని పండుగలు ఆచారాలు చేసేవారికి ఎంత కష్టమనిపించాయో సుమా వారి మతపరమైన సమావేశాలను ద్వేషిస్తున్నాడంటే వారి వారి దుష్ట హృదయాలను వారు పరిక్షించుకోవలసిందిగా దేవుడు కోరుతున్నాడని అర్థం – అయినప్పటికి వారు అలాచేయలేదు.

J. Alec Motyer, “ఆ ప్రజలు వారు ఏమి అనుసరిస్తున్నారో అది వారికి అంగీకారంగానే ఉంది గాని అది దేవుని సత్యానికి ఆయన చిత్తానికి వ్యతిరేకంగా ఉన్నారన్నా విషయం వారు గమనించలేదు”[13] అని తెల్పుతున్నాడు. ఈ రోజున సంఘానికి దీని గురించిన సత్యం ఏదైన సందేశంగా ఉన్నదా? అవును వున్నది! వారు దేవుని ఆత్మతోను సత్యంతోను ఆరాధించవలెను (యోహాను 4:24). ఆరాధించునప్పుడు సరైన భావంతో (ఆత్మతో) దేవునికి ఇష్టానుసారంగా (సత్యంతో) చేయటం ఎంతో ముఖ్యమైన విషయం. ప్రతి యుగంలోను చెలరేగే దుష్టత్వాన్ని సరిచేసుకోవటానికి ఈ రెండు సూచనలు ఎంతో ప్రాముఖ్యమైనవి.

ప్రభువు ఇంకా యిలా అంటున్నాడు, “మీరు బహుగా ప్రార్థనచేసినను నేను వినను” (15 వచనం). అపొస్తలుడైన పేతురు ఇదే సందేశాన్ని అందించాడు అతడు కీర్తనలు 34:15, 16లను ఎత్తి చూపినాడు:

ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను,
ఆయన చెవులు వారి ప్రార్థనల వైపునను ఉన్నవి గాని
ప్రభువు ముఖము కీడు చేయువారికి విరోధముగా
ఉన్నది (1 పేతురు 3:12).

సొలొమోను యిలా అన్నాడు, “ధర్మశాస్త్రము వినబడకుండ చెవిని తొలగించుకొనువాని ప్రార్థన హేయము” (సామెతలు 28:9).

## యెరూషలేముమీద తప్పుమోపుట (1:16–31)

### మారు మనస్సుకై పిలుపు (16, 17 వచనాలు)

మిమ్మును కడుగుకొనుడి శుద్ధి చేసికొనుడి.
మీ దుష్క్రియలు నాకు కనబడకుండ వాటిని తొలగింపుడి.
కీడుచేయుట మానుడి మేలుచేయ నేర్చుకొనుడి,
న్యాయము జాగ్రత్తగా విచారించుడి, హింసించబడు వానిని విడిపించుడి
తండ్రిలేనివానికి న్యాయము తీర్చుడి విధవరాలి పక్షముగా వాదించుడి.

తొమ్మిది ఆజ్ఞలు కేవలం రెండు వచనాల్లోనే సంక్షిప్తపరచబడ్డాయి. ఇక్కడ మనం

గమనించగల్గింది ఏమనగా ఇశ్రాయేలు ఎంత త్వరగా మారుమనస్సు పొందవలసివున్నదో అన్న విషయాన్ని వారు ఆరాధించే విధానం కేవలం మనవలే ఉన్నది. ఎప్పుడైతే నిజమైన పశ్చాత్తాపం కనబడుతుందో అప్పుడే ప్రభువు అంగీకరించగలడు. ఏదో క్రైస్తవులు అయినంత మాత్రాన మనం మారుమనస్సు పొందినట్టుకాదు. ఎప్పుడైతే పశ్చాత్తాపంతో మారుమనస్సు పొందుతామో దానినుండే నిజమైన క్రైస్తవ్యం ఉద్భవిస్తుంది. యోహాను తన వద్దకు వస్తున్న మత నాయకులను ఆత్మీయ నాయకులను హెచ్చరించివున్నాడు, “మారుమనస్సుకు తగిన ఫలము ఫలించుడి” (మత్తయి 3:8). పౌలు కూడ యిలా అన్నాడు “దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నది” (రోమీయులకు 2:4).

దేవుడు తన ప్రజలకు ఎంతో ఖచ్చితమైన సూచనలు యిచ్చాడు, “మిమ్మును కడుగుకొనుడి శుద్ధి చేసికొనుడి” (16 వచనం). ఉతకటం అంటే, శుద్ధి చేయుట అన్నదానికి గుర్తుగా ఉన్నది. లేవీయులు యాజకులు దేవుని ఆలయమునకు రావాలంటే ఆలా చేస్తే రాగలరు (నిర్గమకాండము 29:4; 30:10). ప్రజలు కూడ చట్టప్రకారం శుద్ధీకరించబడుట ఎంతో అవసరం (లేవీయకాండం 17:15). బాహ్య సంబంధమైన శుద్ధీకరణ అంతరంగీక పాపపు మరకలను శుద్ధిచేస్తుందని సూచన. దావీదు బత్షెబాతో వ్యభిచారం ద్వారా చేసిన పాపాన్ని కడిగివేసుకోవటానికి చేసిన ప్రార్థన అదే:

> దేవా, నీ కృపచొప్పున నన్ను కరుణింపుము
> నీ వాత్సల్య బాహుళ్యముచొప్పున
> నా అతిక్రమములను తుడిచివేయుము
> నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము.
> నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము (కీర్తనలు 51:1, 2).

తర్వాత, దేవుడు యిలా అన్నాడు, “పాపాన్ని తొలగించండి ... చెడుచేయటం మానుకొనుడి” ఏదైతే వారికి ఆత్మీయంగా నష్టంచేస్తుందో దానిని దేవుని ప్రజలు త్రోసివేయాలని కోరబడి నారు. Edward J. Young యిలా అంటున్నాడు “ఇది దుష్టత్వం చేయకుండ దూరంగా ఉండటం మరియు పూర్ణ హృదయంతో దేవుని వైపు తిరగటం. పరిపూర్తి అయిన నూతన జీవన విధానం జీవించాలని కోరబడినది.”[14]

“మంచి చేయుటకు నేర్చుకొనుము” (17 వచనం) అను ఆజ్ఞ బోధించుటకును. నేర్చుకొనుటకును సూచనగావున్నది. (బోధన, నేర్చుకొనుట అను పదాలు అదే హెబ్రూ మూలంలోంచి వచ్చినవే) మతనాయకులైన లేవీయులకు దేవుడు విధించిన పని “బోధించడమే.” అందుకే వారు అభిషేకించబడ్డారు (లేవీయకాండము 10:11), తండ్రి యొక్క బాధ్యత కూడ తన పిల్లలకు బోధించుటయే (ద్వితీయోపదేశకాండము 6:1–7). అదే విధంగా ప్రతి క్రైస్తవ తండ్రి ఈ రోజున అతని బాధ్యత నెరవేర్చవలెను (ఎఫెసీయులకు 6:4). యోహాను 6:45లో యేసు యెషయా 54:13ఎ వచనాన్ని ప్రస్తావించాడు: “వారందరు దేవునిచేత బోధింపబడుదురు.” మరియు యేసు యిలా కొనసాగించారు, “తండ్రివలన విని నేర్చుకొనిన ప్రతివాడును నాయొద్దకు వచ్చును.”

ఒకరు యిలా అన్నారు, సంఘం అనేది నిర్దేవత్వానికి ఒక తరం వరకు దూరంగా ఉంది. క్రైస్తవులు గనుక వారు వారికి నేర్పించే బాధ్యతను, బోధించే బాధ్యతను విస్మరించారంటే వారి

పిల్లలు దేవుని జ్ఞానం లేక రక్షించబడని స్థితిలో నిలిచిపోతారు.

"న్యాయమును కోరుము" అనునది తర్వాతి సూచన. ప్రభువు న్యాయమును కోరుతాడు (61:8; కీర్తనలు 33:5). ఆయన న్యాయవంతుడైన దేవుడు (30:18). ఇది యెషయాలో తరచు కనబడే విషయం (16:5; 28:17; 33:5; 51:4). ఎంతో మంది ప్రవక్తలు మీకాతో సహా న్యాయానికి కావలసిన అవసరతలు నొక్కి వక్కాణించారు:

> మనుష్యుడా, యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది;
> న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు, దీనమనస్సుకలిగి
> నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు,
> ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు (మీకా 6:8).

ఇవ్వబడిన ఆజ్ఞల జాబితాలో మూడు విధాలైన సంబంధాలు ఉన్నాయి: దయలేని వాళ్ళను చీవాట్లు పెట్టు, అనాధలను రక్షించు. విధవరాలి కోసం అర్థించు. కఠిన హృదయులెవరంటే వితంతువులను, అనాధలను నిర్దయగా చేసేవాళ్ళు. ఈ రక్షణలేని దురదృష్టవంతులు ఎప్పుడూ తమ అవసరాలను తీర్చే వాళ్ళమీద ఆధారపడివుంటారు. ఇశ్రాయేలు దేవుని చట్టం యిలా నిర్దేశిస్తుంది. "విధవరాలినైనను దిక్కులేని పిల్లనైనను బాధపెట్టకూడదు" (నిర్గమకాండము 22:22).

### రండి మన వివాదాలను తీర్చుకుందాము (18–20 వచనాలు)

> యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు
> – రండి మన వివాదము తీర్చుకొందము
> మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను అవి హిమము వలె తెల్లబడును
> కెంపువలె ఎఱ్ఱనివైనను అవి గొఱ్ఱెబొచ్చువలె తెల్లని వగును.
> మీరు సమ్మతించి నా మాట వినినయెడల మీరు భూమి యొక్క మంచిపదార్థములను
> అనుభవింతురు.
> సమ్మతింపక తిరుగబడినయెడల నిశ్చయముగా మీరు ఖడ్గము పాలగుదురు
> యెహోవా యీలాగుననే సెలవిచ్చియున్నాడు.

ఈ వాక్య భాగం దేవుడు తన ప్రజలను వారు శుద్ధిచేయబడుటకు తన వైపు తిరుగవలసిందిగా ఇచ్చిన పిలుపుకు సూచనగా ఉన్నది. నాలుగు షరత్తులు కూడ హెబ్రీ విధానంలో అణువణువుగా విభజించబడి అందించబడింది (*'im*) అనగా "అయినప్పటికి" అని అర్థం. దేవుడు తన మొదటి మూడింటిలో క్షమిస్తానని సూచించాడు; చివరిదాంట్లో తన కృపను ఎవరైన నెట్టివేస్తే దానికి వచ్చే భయంకరమైన పరిణామాలు ఎలావుంటాయో అన్న విషయాన్ని తెలిపినాడు. అపొస్తలుడైన పేతురు చెప్పిన రీతిగా, "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాదు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, *అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీయెడల దీర్ఘశాంతముగలవాడైయున్నాడు*" (2 పేతురు 3:9; నొక్కి చెప్పింది నాది).

"రండి మన వివాదముల తీర్చుకుందాం" అనునది దేవుని ప్రజలు వారికై వారు స్వంతగా పిలుపు నిచ్చుకున్న విధానం కాదు. దేవుడే వారిని తన వైపుగా పిలుస్తున్నాడు వారు ఆయన

సేవించుటకు లేదా వారి అవిశ్వాస స్వభావాన్ని అలాగే కొనసాగించుటకు అన్న విషయాన్ని వారే నిర్ణయించుకునేరీతిగా అనే అర్థం. 2 మరియు 10 వచనాలలో ప్రభువు చెప్పిన రీతిగా ఈ విషయం సరిపోతుంది. 18వ వచనం సూచిస్తున్న రీతిగా ఆయనవారికి క్షమాభిక్షను ప్రసాదిస్తున్నాడు: "మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను అవి హిమమువలె తెల్లబడును కెంపువలె ఎఱ్ఱనివైనను అవి గొఱ్ఱెబొచ్చువలె తెల్లనివగును," పవిత్రీకరించడం ప్రభువు అందిస్తున్న విధానముతో అద్భుతంగానున్నది ఎఱుపు, సింధూరపు రంగులు ఎంతో స్పష్టమైన విలువైన రంగులు. ఎవరైనా వాటిని యిట్టే గుర్తించగలరు. పాపంతోకూడ అదే రీతిగావున్నది. ఇనుమువంటి నిగ్రహంతో తమను పండించుకున్నారు (1 తిమోతి 4:2). ప్రభువు ప్రతివారికి రక్షణను అనుగ్రహిస్తున్నాడు దాన్ని ఆయన విధానంలోనే మనం స్వీకరించాలి గాని మన విధానం దానికి పనికిరాదు. క్రైస్తవ లోకంలో మనము సువార్తను వినాలి, దానిని నమ్మాలి, మన పాపాల విషయమై పశ్చాత్తాపపడాలి, ఒప్పుకోవాలి క్రీస్తులోనికి బాప్తిస్మం తీసుకోవాలి (రోమీయులకు 10:13–17; అపొస్తలుల కార్యములు 2:38).

ఇక్కడ "అంగీకరించుట" (19 వచనం) అనగా "ఇష్టపూర్వకంగా" మనలను దేవుడు నీతికి ప్రతినిధులుగా చేశాడు. మనము కోరుకొననిదానికి విధేయత చూపవలసిందిగా ఆయన మనలను తొందరచేయడు. దావీదు ఈ విధంగా ప్రార్థన చేశాడు, "నీ రక్షణానందము నాకు మరల పుట్టించుము సమ్మతిగల మనస్సు కలుగజేసి నన్ను దృఢపరచుము" (కీర్తన 51:12). యేసు ప్రభువు యిలా అన్నాడు, "ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనినయెడల, ఆ బోధ దేవునివలన కలిగినదో, లేక నా యంతట నేనే బోధించుచున్నానో, వాడు తెలిసికొనును" (యోహాను 7:17). రక్షణ ఉచితంగా ప్రసాదించ బడింది కాని దాన్ని ఎంతో అంగీకార హృదయంతో స్వీకరించాలి.

20వ వచనంలో దేవుని యొక్క మరియొక గుణలక్షణాన్ని మనం చూడగలం ఎవరైతే "తిరుగుబాటు, మరియు వ్యతిరేక" భావంతో ఆయన ప్రేమను మరియు ఆయన అందించే రక్షణ భాగ్యాన్ని త్రోసివేస్తారో. దాని పరిణామాలు ఎంతో భయంకరంగా ఉంటాయి. ఆయన కోపాగ్నికి గురి అవుతారు. ప్రభువు అనుగ్రహించే విమోచనను ఎవరైన ఎందుకు త్రోసివేస్తారు, దానికి అర్థం మనకంత విపులంగా తెలియదు. అయినప్పటికి, పూర్వకాలంలో ఇశ్రాయేలీయులవలే ప్రజలు ప్రభువు అనుగ్రహించే బహుమానాన్ని ఈ రోజున త్రోసివేస్తున్నారు.

**యెరూషలేము మీద నేరం మోపడంలోని కొన్ని ప్రత్యేకతలు (21–23 వచనాలు)**

> అయ్యో, నమ్మకమైన నగరము వేశ్య ఆయెనే!
> అది న్యాయముతో నిండియుండెను నీతి దానిలో నివసించెను.
> ఇప్పుడైతే నరహంతకులు దానిలో కాపురమున్నారు.
> నీ వెండి మష్టాయెను, నీ ద్రాక్షారసము నీళ్లతో కలిసి చెడిపోయెను.
> నీ అధికారులు ద్రోహులు దొంగల సహవాసులు
> వారందరు లంచము కోరుదురు బహుమానములకొరకు కనిపెట్టుదురు.
> తండ్రిలేనివారి పక్షమున న్యాయము తీర్చరు, విధవ రాండ్ర వ్యాజ్యెము విచారించరు.

ఈ వచనాలు యూదా పై యెరూషలేము పై దేవుడు చేస్తున్నా నేరారోపనను మనకు

వివరిస్తున్నాయి. ఆయన వారి “తిరుగుబాటుకు” ఎలాంటి పరిణామాలో అన్న విషయాన్ని వారికి స్పష్టం చేశాడు, “ఆయన ఈవిధంగా చూపటం గతంలో వారు ఎలా ఉన్నారో తర్వాత వారు ఎలా మారిపోయారో, దుఃఖం అన్న దుఃఖకరమైన విషయాన్ని వారికి చూపాడు.”[15]

“విశ్వాసంగల పట్టణం” ఒక “వేశ్యగా” మారిపోయింది 21వ వచనం. యెరూషలేము – మరియు దేశము – యొక్క పరిస్థితి ఆత్మీయ వ్యభిచారాన్ని చూచిస్తుంది. ఇశ్రాయేలు తన భర్తయైన ప్రభువును ఏకాకిని చేసి వేరే ప్రేమికులను హత్తుకుంటుంది అనే విషయం యెషయా గ్రంథంలోను ఇతర ప్రవక్తల రచనలోను ఆరోపించబడ్డాయి.[16] Oswalt ఈ విధంగా పేర్కన్నాడు ఒక వ్యక్తి, “వేశ్యతనానికి దిగజారడం అంటే తనకున్న వరాలను శక్తి సామర్థ్యాలను ఎంతో చెడ్డగా బూడిదపాలు చేశాడని వ్యక్తిత్వాన్ని పోగొట్టుకున్నాడని వ్యక్తం చేస్తున్నాడు.”[17]

దేవుడు “నీతి న్యాయములుగల” పట్టణాన్ని ఎంచుకున్నాడు. ఇక్కడ “న్యాయము” అనే మాటకు మూలార్థం (*shaphat*) అనగా *shophet* అనే నామవాచకం నుండి గ్రహించబడినది అనగా ఒక న్యాయవాది యొక్క తీర్పుకు సూచనగా ఉన్నది. ఇది ఒక న్యాయవాది యొక్క విధులు అనగా ఒక పరిశోధన చేసి అసలైన నిజాన్ని వెలికి తీయడంలాంటిది (జెకర్యా 7:9) మరియు ఇది ఒక ప్రతివాదిని నిందించడం లేదా మెచ్చుకోవడంలో నిర్ణయం తీసుకోవటాన్ని గురించి వ్యక్తం చేస్తుంది.

న్యాయానికి తోడు “… నీతి నియమాలు (యెరూషలేములో)” ఒక్కసారి నెలకొనివున్నాయి. “నీతి” దాన్ని *tsedeq* ఇది దేవుని యొక్క నియమాలను ఈ లోకంలో ప్రత్యేకంగా చూపెట్టడానికి ఉపయోగపడుతుంది. “అందరికి న్యాయం తీర్చడానికి ఇది ఒక కొలమాణంగా ఉంటుంది. మరియు ఈ కొలమాణం ఏమిటి? అది కేవలం దేవుని యొక్క స్వభావ లక్షణం మీద ఆధారపడివుంటుంది.”[18] నీతి అనునది న్యాయానికి ఒక కొలమానంగా ఉంటుంది. ఈ కొలమానము నీతి శాస్త్రానికి సంబంధించింది కాదు. కాని ప్రభువు గురించి మనం నేర్చుకొని నడవడానికి సంబంధించింది “… దేవుని యొక్క జ్ఞానం మొదటిగా (వస్తుంది) మంచి నడవడి అర్థం చేసుకోవటం రెండవదిగా నిలుస్తుంది.”[19] న్యాయం మరియు నీతి అనే మాటలు ఈ గ్రంథంలో ఎంతో తరచుగా వాడబడినవి 5:7; 9:7; 16:5; 28:17; 32:16; 33:5; 56:1; మరియు 59:9, 14.

22వ వచనంలో సూచించబడిన రీతిగా గతంలో ఎంతో ప్రశస్తమైన వెండి, విలువలేనిదిగా తయారయింది. స్వచ్ఛమైన పానీయము, మలినమైనదిగా మారిపోయింది.

యెషయా అధికార స్థాయిలో ఉన్నా సమాజం ఎంతో భయంకరమైన పాపాలు చేస్తున్నట్లు నేరారోపణ చేశాడు (23 వచనం). వారు ప్రభువుకు మరియు ఆయన వాక్యానికి తిరుగుబాటు చేశారు. వారు విధులను అనగా విధవరాండ్రను, అనాధలను కాపాడవలసిన బాధ్యతను విసర్జించారు (17 వచనం).

## యెరూషలేము పై చేయబడిన నేరారోపణ యొక్క పరిణామాలు (24–31 వచనాలు)

> కావున ప్రభువును ఇశ్రాయేలుయొక్క బలిష్ఠుడును సైన్యములకధిపతియునగు యెహోవా
> ఈలాగున అనుకొనుచున్నాడు –
> ఆహా, నా శత్రువులనుగూర్చి నేనికను ఆయాసపడను

నా విరోధులమీద నేను పగ తీర్చుకొందును.
నా హస్తము నీమీద పెట్టి క్షారము వేసి నీ మష్టును నిర్మలము చేసి నీలో కలిపిన తగరమంతయు తీసివేసెదను.
మొదటనుండినట్లు నీకు న్యాయాధిపతులను మరల ఇచ్చెదను
ఆదిలోనుండినట్లు నీకు ఆలోచనకర్తలను మరల నియ మించెదను.
అప్పుడు నీతిగల పట్టణమనియు నమ్మకమైన నగరమనియు నీకు పేరు పెట్టబడును.
సీయోనుకు న్యాయము చేతను
తిరిగి వచ్చిన దాని నివాసులకు నీతిచేతను విమోచనము కలుగును.
అతిక్రమము చేయువారును పాపులును నిశ్శేషముగా నాశనమగుదురు.
యెహోవాను విసర్జించువారు లయమగుదురు.
మీరు ఇచ్ఛయించిన మస్తకివృక్షమును గూర్చి వారు సిగ్గుపడుదురు.
మీకు సంతోషకరములైన తోటలను గూర్చి మీ ముఖములు ఎఱ్ఱబారును.
మీరు ఆకులు వాడు మస్తకివృక్షమువలెను నీరులేని తోటవలెను అగుదురు.
బలవంతులు నారపీచువలె నుందురు, వారి పని అగ్ని కణమువలె నుండును.
ఆర్పువాడెవడును లేక వారును వారి పనియు బొత్తిగా కాలిపోవును.

మొదటి అధ్యాయంలోని చివరి ప్యారాగ్రాఫ్ ఆదేశం మీద దేవుడు చేసిన నేరారోపణ వల్ల ఎదురైన పరిణామాలను ఒక జాబితాగా వ్రాయబడివుండడం గమనించగలం. ఈ విభాగం శిక్షను మరియు విమోచనను గురించి వివరిస్తుంది. ఈ ప్రజలు విమోచింపబడతారా అనునది లేదా వారు శిక్షించబడతారా అనునది ఆ యొక్క ప్రవక్త సందేశానికి వారు ఎలా స్పందించారు అన్న విషయంపై ఆదారపడివుంది. దేవుని యొక్క సూచనలు, హెచ్చరికలు మరియు విన్నపాలు ఇశ్రాయేలును తిరిగి రావలసిందిగా ఎంతో వారిని ప్రేరేపించాయి. కాని కొద్ది మంది మాత్రమే స్పందించారు. యేసు ప్రభువు అన్న మాటలు కూడ ఎంతో వాస్తవాలని ఈ రోజున మనం గ్రహించగలం:

> ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునైయున్నది, దాని కనుగొనువారు కొందరే (మత్తయి 7:13, 14).

24వ వచనంలో చూచినట్టయితే, "ప్రభువును ఇశ్రాయేలుయొక్క బలిష్ఠుడును సైన్యములకధిపతియునగు యెహోవా." ఇక్కడ "ప్రభువు" (*Adonay*) అనే మాట యెషయా యొక్క ప్రవచనాల్లో ఏదో కొద్ది విభాగంలోనే కనిపిస్తాయి. Oswalt అనే అతను యెషయాలో కేవలం భయపెట్ట సందర్భాల్లోనే కనిపిస్తాయని తెలుపుచున్నాడు. (చూడు 3:1; 10:16, 33; 19:4.)[20] దేవుని దైవిక నామము [*YHWH*] అనేవి NASB ప్రచురణలో "ప్రభువు" అని అనువాదం చేయబడింది. ఈ మాటలు దేవుడు సార్వభౌముడు అని, శక్తిగలవాడని తన ప్రజలను పరిపాలించే అధికారంగలవాడని చూపబడినది.[21] "అందువల్ల" అనే మాట ఈ అధ్యయంలో తర్వాత మనకు కనిపిస్తుంది.

"స్వేచ్ఛ," "పగతీర్చుకొనుట," "తిరుగుబాటు చేయుట," "కరగిపోవు" మరియు "తొలగించు" ఈ విధానాలన్నియు (24, 25 వచనాలు) ఇశ్రాయేలీయుల మీద దేవుని తీర్పు

అనంతరం మిగతా శేషాన్ని గత మొదటి స్థితిలోనికి పునరుద్ధరిస్తారు. ఆయన పునరుద్ధరణ కార్యక్రమం ఈ గ్రంథంలో రాను రాను ఎంతో భావగర్భితంగా తయారవుతుంది. "నీతిగల పట్టణమనియు నమ్మకమైన నగరము" (26 వచనం) అనేది ఆత్మీయ సీయోను యెరూషలేము యొక్క ఎంతో సౌందర్యవంతమైనవర్ణన.

సీయోను "విమోచింపబడవలసి" యున్నది (27 వచనం), లేదా ప్రతిఫలము స్వీకరించవలసియున్నది. ఇది వెల (మూల్యం) చెల్లించవలసిన ఆవశ్యకతను తెలియజేస్తుంది (నిర్గమకాండము 13:13; సంఖ్యాకాండము 18:15-17). దేవుని యొక్క అత్యంత కృపవలన ఇశ్రాయేలు విమోచింపబడినది. అంటే మనమేలా విమోచించబడినామో అదేవిధంగా Fanny J. Crosby అనే సంగీత విద్వాంసులు వ్రాసిన ఈ కొన్ని పదాలు చూద్దాం:

> విమోచింపబడినాను అన్న సంగతి చెప్పాలని
> ఎంతో కుతూహలంగావున్నాను;
> ఆ యొక్క గొఱ్ఱెపిల్ల రక్తము ద్వారా విమోచన
> నేను నిత్యం నిరంతరం ఆయన బిడ్డనే.[22]

అవిధేయతవల్ల మరియు విగ్రహారాధనవల్ల ఎదురయ్యే భయంకరమైన పరిణామాలు 28 నుండి 31 వచం వరకు వివరించబడింది. దేవుని యొక్క ప్రేమ కృపలు ఎంత ఔన్నత్యంగాయున్నాయో అదే మాదిరి దుష్టత్వం చేసేవారి మీద దేవుని ఉగ్రత నిలిచి యుంటుంది అని లేఖనభాగాలుద్దేశిస్తున్నాయి. భూమిపైనున్న దేశాలన్నింటిలోనుండి దేవుడు ఇశ్రాయేలు దాన్ని తిరస్కరించి "మస్తకి వృక్షములను, తోటలను కోరుకున్నారు" ఇది దేనికి నిదర్శనంగావున్నదంటే "మస్తకి" వృక్షముల క్రింద విగ్రహారాధనకు, విలాసాలకు మరియు "తోటలు" వారి శృంగార లీలలకు ప్రతిగావున్నాయి. దాని పర్యవసానమేమంటే వారు మస్తకి వృక్షములను బట్టి సిగ్గుపడుదురు, వారు "ఎన్నుకొని కోరుకున్నందున" "వారి తోటలను గూర్చి ముఖములు ఎఱ్ఱబారును" (29 వచనం). నీళ్లు లేక ఎండిపోతారు. ఆ భూముల రైతులు స్వంతదార్లు నశించిపోతారు అనుటకు నిదర్శనములుగాయున్నాయి (30 వచనం).

---

సూచనలు

[1]యెషయా గురించి మార్కు 4:12లోను లూకా 8:10లో ప్రస్తావించబడినది గాని అతని పేరు మాత్రం కనబడదు. [2]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 41. [3]Edward J. Young, *The Book of Isaiah,* vol. 1, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 30. [4]ఈ నలుగురు రాజులు వారి పరిపాలించిన సమయాల గురించి యింకా లోతైన సమాచారం కావాలంటే పరిచయాన్ని చదవండి. [5]Terry Briley, *Isaiah,* vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2000), 37. [6]Norman H. Snaith, *The Distinctive Ideas of the Old Testament* (New York.: Schocken Books, 1964), 64-65. [7]Eberhard Baumann, "*yd'* und seine Derivate," in *Zeitschrift fur die Alttestamenliche Wissenschaft* XXVIII (1909), 30 (translation mine). [8]Robert Baker Girdlestone, *Synonyms of the Old Testament*, 2d ed. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1897), 77. [9]Eugene H. Peterson, *The Message: The Old Testament Prophets in Contemporary Language* (Colorado Springs, Colo.: NavPress, 2000), 14. [10]Paul T. Butler, *Isaiah,* vol. 1, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1975), 73.

[11]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 89. [12]ద్వితీయోపదేశకాండము 29:23; యిర్మీయా 23:14; 49:18; జెఫన్యా 2:9; మత్తయి 10:15; యూదా 7 చూడండి. [13]Motyer, 47. [14]Young, 72. [15]Briley, 47. [16]యెషయా 23:15–17; యిర్మీయా 2:20; 3:1; యెహెజ్కేలు 6:9; హోషేయ 4:12; మీకా 1:5. [17]Oswalt, 105. [18]Ibid., 77. [19]Ibid., 60. [20]Oswalt, 106.

[21]Motyer, 49. [22]Fanny J. Crosby, "Redeemed," *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).

## వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

### ❖❖❖ విషాదానికి ప్రయాణం ❖❖❖
### (1:2–9)

యూదా చెడిపోయింది, దేవుని ప్రజలు దేవుని నుండి దూరమయ్యారు. ఎందుకిది సంభవించింది?

ప్రజలు ఏ ప్రయాణం చేయడానికి పూనుకున్నారో ఆ ప్రయాణం గురించిన దర్శనం అతనికివ్వబడింది దాన్ని అతడు వారికి తెలియజేశాడు. తరువాత వారు వారి ప్రయాణంలో విభిన్నమైన స్థితులలో ఎలా తిరిగారో ఎంత హీనమైన నిర్దేవత్వానికి ఒడిగట్టారో గుర్తించగలం అది వారి "హస్తాల" చిహ్నం ద్వారా జరిగిందన్న విషయం కూడ బయటపడుతుంది. ఇక్కడ చూడండి, వినండి, భాగా గమనించండి అది ఒక హెచ్చరిక అనుకొంటూ జాగ్రత్తపడండి.

*దేవుని కృపా హస్తం – నిర్లక్ష్యంచేయబడింది, మర్చిపోబడింది.* దేవుడు వారి కందించిన చేయూత నిస్తానన్న కృపా "హస్తాన్ని" వారు మర్చిపోయారు.

ఇక్కడ నిబంధన చట్టపు సంకెళ్ళుపడినంతపనైంది. జరుగుతున్నదానిని చూడడానికి దేవుడు ఆకాశాన్ని భూమిని సాక్షులుగా పిలిచాడు. మోషే కూడ ద్వితీయోపదేశకాండము 32:1 ఇదే విషయాన్ని యిలాగే తెలియ చేశాడు.

ఇశ్రాయేలు దేవునితో తన నిబంధనను నిలుపుకోలేదు అన్నదే వారు చేసిన నేరం. వారిమీద దేవుని కృపాహస్తం నిలిచివున్నందున అనేక ఆశీర్వాదాలు పొందగల్గినారు. అయినప్పటకి దేవుడు చేసినట్లు అంగీకరించడం లేదు. దేవుడు వారిని హెచ్చించి గొప్ప జనంగా చేశాడు. ఒక తండ్రి తన స్వంత పిల్లలను పెంచిన రీతిగా పెంచాడు. ఏదెలాగైనా, ఇశ్రాయేలు ఒక మాట వినని కుమారునిగా తయారయింది.

ఒక క్రూరమైన జంతువు దాని కామందును ఎలా విసిగిస్తుందో అనే స్వభావాన్ని ఇశ్రాయేలు తన దేవునిపట్ల కనపర్చింది. ఎద్దు తన కామందును ఎరుగును తను మేపువాని కూడ భాగ ఎరిగియుండును, గాడిద కూడ తన యజమానుని ఎరిగియుంటు ఏ గాడిలో తనకు మేత దొరుకుతుందో అక్కడికి వెళ్ళాలని బాగ తెలియును. ఇశ్రాయేలు దేవుడు తనకు చేస్తున్నాడో చేస్తుండేవాడో అన్న సంగతిని గుర్తించకోలేక పోతుంది. ఇశ్రాయేలు ప్రజలు దేవున్ని తన యజమానిగా స్వంతధారునిగా వుండకుండా ఆయనపై తిరుగుబాటు చేశారు.

ఈ విధంగా ఇదే పరిస్థితి మనకు కూడ సంభవించవచ్చు దేవుడు తన కృపను బట్టి

తన కృపా హస్తము చాచివున్నాడు. ఆయన మనకు ఇహలోక అక్కర్లను, ఆత్మీయ అక్కర్లను చేకూర్చినాడు, ఒక తండ్రి తన పిల్లలకు ఎంత బాధ్యతతో అన్ని అనుగ్రహించడానికి శ్రద్ధ తీసుకుంటాడో అదేవిధంగా మనకు సహాయంచేశాడు. దాన్ని మనం జ్ఞాపకం చేసుకుంటున్నామా! దాని గురించి ఆలోచిస్తున్నామా! లేదు మన స్వార్థపరమైన భావంతో దేవుడు మనకు ఏమిచేశాడు అంటూ ఆయనను నిందిస్తున్నామా!

*పాపపు హస్తము – అంగీకరించబడింది.* రెండవదిగా, సైతాను పాపపు "హస్తాన్ని" వానికి అందిస్తూ ఉంటే ఇశ్రాయేలువారు దాన్ని స్వీకరించారు. పాపపు జీవితానికి వారి హృదయాల్లో పాపానికి పూర్తిగా ద్వారం తెరచారు.

4వ వచనంలో నాల్గు విధాలైన ప్రజలుగా వివరించబడ్డారు. ప్రతి లక్షణం కూడ దేవుడు వారిపట్ల ఉద్దేశించిన దానికి వ్యతిరేకంగా ఉన్నది. ప్రతి స్వభావ లక్షణం యిలా ఉన్నది: (1) దేవుడు వారిని పరిశుద్ధ జనంగా ఉండవలెనని ఉద్దేశించినప్పటికి, వారు "పాపపు దేశంగా" మారినారు. (2) "దుష్టత్వంతో పూర్తిగా నిండి" పోయారు కాని దేవుడు వారిని నీతిగా జీవించుటకు ఎన్నుకొన్నాడు. (3) దేవుడు వారిని అబ్రాహాము బీజంగా ఉండడానికి నిర్ణయించుకుంటే వారు దుష్టసంతతిగా తయారు అయినారు. దేవుడు యితరులను ఎంతో గౌరవభావంతో చూడాలని వారిని కోరుకున్నాడు. (4) అయినప్పటికి వారు అవినీతి కుమారులుగా తయారయినారు.

ఈ వివరణ దేవుని పట్ల వారు ఎలా వ్యవహరించారో అన్న సంగతిని మూడు విధాలుగా వివరించబడినది: (1) వారు వారి హృదయాల్లో దేవుని తిరస్కరించారు. (2) వారు వారి పాపపు సంబాషణ ద్వారా ఇశ్రాయేలు పరిశుద్ధ దేవున్ని తృణీకరించారు. (3) దేవునికి వారు "పరాయివారిగా" వారు విశ్వాసంతో, విధేయతతో పురోగమించడానికి బదులు, వారు వెనుకకు తిరోగమించారు.

*క్రమ శిక్షణ హస్తాన్ని – పట్టించుకోవటం లేదు.* మూడవదిగా వారు మారుమనస్సు పొందుటకు అవసరమైన క్రమ శిక్షణ "హస్తాన్ని" దేవుడు వారికి అందిస్తుంటే దానిని వారు నిర్లక్ష్యం చేశారు.

దేవుని హస్తము వారిని విధేయతకై పురమాయిస్తుంటే వారు వినలేదు మారుమనస్సు పొందనులేదు. "నిత్యము తిరుగుబాటు చేయుచు మీరేల ఇంకను కొట్టబడుదురు? ప్రతివాడు నడినెత్తిని వ్యాధి గలిగి యున్నాడు ప్రతివాని గుండె బలహీనమయ్యెను. అరికాలు మొదలుకొని తలవరకు స్వస్థత కొంచెమైనను లేదు. ఎక్కడ చూచినను గాయములు దెబ్బలు పచ్చి పుండ్లు అవి పిండబడలేదు కొట్టబడలేదు తైలముతో మెత్తన చేయబడలేదు" (5, 6 వచనాలు). తల మొదలుకొని అరకాలు వరకు ఆ దేశం దుష్టత్వంతో నిండిపోయింది. వారి గాయాలు పగిలి కంపుకొట్టుచున్నా మరో ప్రక్కనుంచి వస్తున్న శుభవార్తను నిరాకరించారు.

ఇశ్రాయేలు తన చుట్టు ఒకసారి చూస్తే వారి పాపాలకు క్రమ శిక్షణనే కారణంగా అగ్నికి ఆహుతి అయిన నిర్మానుష్య పట్టణాలను వారు కళ్ళారా చూస్తున్నారు (7 వచనం); శత్రువు ద్వారా కొల్ల గొట్టబడిన పట్టణాలు అనాధులుగా విడిచిపెట్టబడిన ప్రజలు. వారు విద్వాంస కాండను కళ్ళారా చూస్తూ ఆబాధను పూర్తిగా అనుభవించారు.

గతంలో ఎంతో గొప్ప మహిమాయుతమైన దేవుని సీయోను ఒక అనామక పట్టణంగా ఈ రోజుల్లో తయారయింది. ఇది ద్రాక్ష తోటలో ఒక చిన్న మందలా ఉంది.

దాని మీద కాపలదారుడు నిల్చుండి దోసకాయ ఫలాన్ని కాపుకాస్తుంటాడు. ఈ కంచె చాలా చిన్నది ఒక సంచారయుక్తమైనది. సీయోను ఇక్కడ “పట్టబడిన పట్టణంలాగ” (8 వచనం), శత్రువులు చుట్టు మోహరించివుండగా ఒక ఓడిపోయినవి అన్నదానికి సంకేతంగా ఉంది. ఇంత జరిగిన ఇశ్రాయేలు దేవుని సందేశాన్ని స్వీకరించటం లేదు.

*ముగింపు.* ఈ స్థితికి ఇశ్రాయేలు ఎందుకు దిగజారారు? ప్రజలు కృప హస్తాన్ని మర్చిపోయి పాపపు హస్తాన్ని స్వీకరించారు మరియు క్రమశిక్షణ హస్తాన్ని నిర్లక్ష్యం చేశారు.

మనం కూడ ఇలాంటి పరిస్థితుల్లో లేమా! మనం కూడ ఇదే ప్రయాణంలో లేమా?

## ❖❖❖ భయంకరమైన పరిస్థితులనుండి బయటపడుట ❖❖❖ (1:10-17)

*సమస్య.* ఎవరికైన ఈ భయంకరమైన పరిస్థితి అంటే ఎలాంటి అర్థం యిస్తుంది. ఇది ఒక కేన్సరా? బీదరికమా, పక్షవాతమా, లేదా కుటుంబ సభ్యులు, మరియు స్నేహితులు వెలివేసిన దుస్థితా? ఈ సమస్యలు చాలా పెద్దవే కాని ఈ అధ్యాయంలో ఉన్న భయాన్ని చూస్తే ఆత్మీయ విషాదమని చెప్పాలి: ఇది మారుమనస్సుకు పిలిచిన పిలుపును త్రోసివేసి పాపంలో జీవించుట అన్న పరిస్థితిగా ఉన్నది.

ఈ వాక్య భాగంలో, యూదా ఒక దేశంగా ఎంతో దుష్ట పరిస్థితుల్లో ఉన్నట్టుగా ఉన్నది. యూదా పాపానికి హృదయంలోను, క్రియరూపంగాను తావిచ్చింది. వారి హృదయాలు వారి జీవన విధానం తిరుగుబాటు స్వభావం వల్ల ఎంతో దిగజారిపోయాయి. తర్వాత మారుమనస్సు కొరకైన ఏ పిలుపు వినడానికి వీలులేకుండా వారి చెవులు మందగిల్లాయి. ప్రవక్త వారి ఆత్మీయ రోగానికి కారణాలను నిర్ధారిస్తూ అంతకన్నా గోరమైన రోగమేదియు లేదని స్పష్టం చేస్తున్నాడు – కాని ప్రజలకు చీమ కుట్టినట్టుగా లేదు.

*ఈ సమస్యకు పరిణామాలు.* ఒక వ్యక్తితో పాపకారణంగా ఎంతో భయంకరమైన పరిణామాలు ఎదురవుతాయి. దేవునితో నడుచుట దేవున్ని ఆరాధించుట అనునవి పూర్తిగా తొలగిపోయిన స్థితిలో పరిస్థితులు కనిపిస్తున్నాయి.

నాయకులు, ఇశ్రాయేలు పరిపాలకులు, దేవుడు ఇస్తున్న సూచనలు వారు వినాలని వారు ఆత్మీయంగా ఎంత దిగజారిపోయారో అన్న విషయం గ్రహించాలని దేవుడు కోరుతున్నాడు – ఆ పట్టణం సొదొమ గొమొఱ్ఱాలని పిలువబడుతు దానిలోవున్న ప్రజలకు ప్రతీకగా ఉన్నది (10 వచనం) ఇది కేవలం వారి దుష్టత్వం వల్లనే, ప్రభువు గనుక నిన్ను ఒక వేశ్య, ఒక నరహంతకుడు లేదా ఒక దొంగ అని పిలుస్తుంటే దాని పట్ల నీ వైఖరి ఎలా ఉంటుంది?

ఈ వివరాన్ని ఎంతో భావగర్భితంగా చెప్పాలంటే దేవుడు వారి యొక్క ఆదరణను నాకు వద్దు అని చెబుతున్నట్లుగా ఉన్నది. “మీ నైవేద్యము వ్యర్థము” (13 వచనం). మనము మురికి హృదయంతో దేవుని యొద్దకు ఆరాధనను తీసుకొనిరాలేము. బహుశ ఒక వ్యక్తి మతాశక్తితో వుండగలడేమోగాని నీతిమంతునిగా ఉండలేడు.

*సమస్య పరిష్కారము.* ఈ సమస్యకు ఒక తేటపరమైన పరిష్కారం ఇవ్వబడింది: అసలైన పశ్చాత్తాపం నీతియుక్తమైన జీవితానికి మంచి ఫలాలను ఇస్తుంది (16, 17 వచనాలు).

*ముగింపు.* మనం ఎంతో భయంకరమైన సమస్యలను గురించి చూచినదానికి దైవిక

సంబంధమైన పరిష్కారాలు చూచాము. మనం గనుక విధేయతతో ఆయనవైపు తిరిగితే దేవుడు తీర్చలేడన్న సమస్య మనకు లేదు.

### ❖❖❖ దేవుడు తన క్షమాభిక్షను ఎలా ప్రసాదిస్తాడు? ❖❖❖ (1:18–20)

ఎంతో మలినమైన చరిత్రగల, చిన్నాభిన్నమైన స్థితిలోయున్న దేశానికి దేవుడు దిగివచ్చాడు. ఆయన తన చిత్తాన్ని వారిపట్ల త్రిప్పివేసుకోవడమే కాదు, ఆ దేశం కూడ ఆయనపట్ల తన ముఖం చాటేసుకుంది. ఆయన తన తీర్పు విషయమై వాదించడానికి గాని వారు ఎందుకు తననుండి ముఖం చాటుచేసుకున్నారో అన్నదాన్ని ఆరాదీయడానికి రాలేదు. ఇక్కడ ఒక అద్భుతాన్ని మనం గమనిస్తున్నాము: అదేమనగా ఆయన తన క్షమాపణను వారికందించడానికి వచ్చియున్నాడు సుమా!

ఈ మూడు వచనాల్లో దేవుడు ఈ పాపులైన జనాంగానికి కేవలం తన కృపతో ఎలా శుద్ధీకరణ చేశాడో అన్న విషయం చూస్తాం. ఆయన ఈ విషయాన్ని నాల్గు విధాలుగా చేశాడు.

*ఒక ఆహ్వానం ద్వారా.* మొదటిగా వారికొక ఆహ్వానాన్ని అందించడం. అంతకంటె ముఖ్యంగా ఒక ఆహ్వానాన్ని వారి ముందుంచాడు. ఆయన "రండి!" అని అంటున్నాడు సుమా! "రండి" అని పిలిచేవరకు ప్రజలు వేచియుండలేదు; వారు గ్రహించకముందే వారి అక్కర ఏమిటో యిట్టే గుర్తించాడు. ఆయన ఆదామును ప్రశ్నించాడు "ఎక్కడున్నావు?" (ఆదికాండము 3:9); ఆయన ఇశ్రాయేలుతో "మీరు నా వద్దకు తిరిగి రావాలని నేను కోరుచున్నాను!" అంటున్నాను.

*ఒక వివాదం ద్వారా.* రెండవదిగా దేవుడు తన క్షమాపణను ఒక "వివాదం" ద్వారా నిర్వహించాడు. ఈ మాట ఒక విషయాన్ని గురించి ఆలోచించడంలోని ఆవశ్యకత తెలియజేస్తుంది. "రండి దీని విషయం మనం కలసి ఆలోచిద్దాం" అని దేవుడనుచున్నాడు. దేవునికి కావలసింది మనసు హృదయం దేవునికి కావాలి. ఇశ్రాయేలు ప్రజలు తిరిగి తన వద్దకు రావాలని ఆయన కోరుకొనుచున్నాడు. ఎందుకంటే వారు కూడ ఆయన వైపుకు తిరగడం అనేదే సరైన విషయమని "బాగా ఆలోచించి నిశ్చయించుకున్నారు" కాబట్టి.

*ఒక వాగ్దానం చేయుట ద్వారా.* మూడవదిగా ఆయన ఒక అవకాశం యివ్వడం ద్వారా నిర్వహిస్తున్నాడు, "మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను అవి హిమమువలె తెల్లబడును, కెంపువలె ఎఱ్ఱనివైనను గొఱ్ఱెబొచ్చువలె తెల్లనివగును" అంటున్నాడు. వారి గతాన్ని పూర్తిగా పిండివేస్తాడు వారి ఆత్మలను శుద్ధీకరిస్తాడు. వారు తిరిగి మరోసారి హిమమువలె తెల్లగా మారిపోతారు.

ఈ లోకంలో యింత గొప్ప అవకాశం మరేదివుండదు అని చెప్పాలి. మనం ఏదైనా తప్పుచేస్తే మనలను మనం క్షమించుకోవచ్చు లేదా యితరులేదైనా తప్పు మన పట్ల చేస్తే దాన్ని కూడ క్షమించగలం కాని దేవుని పట్ల మనం చేసిన నేరాన్ని ఆయన మాత్రమే క్షమించగలడు. ఆయన పట్ల మనం చేసిన తప్పిదాలను క్షమించగలడు కాని అద్భుతం మహాద్భుతమైన విషయం ఆ పని చేయటానికి ఎంతో అంగీకారంగావున్నాడు సుమా!

*ఒక గట్టి హెచ్చరిక చేయడం ద్వారా.* నాల్గవ రీతిగా దైవిక షరతుల ద్వారా క్షమాపణను ఆయన నిర్వహిస్తున్నాడు. ఆయనిలా అంటున్నాడు, "మీరు విధేయత చూపాలని యిష్టంగావుంటే ..." వెనుకాడే వ్యక్తిని దేవుడు క్షమించలేడు, అది అవసరం లేదు అనుకున్నవానికి రాదు, ఒక వ్యక్తికి ఎంతో అంగీకార హృదయంతో వస్తే అతనికి లభిస్తుంది. దేవుడు బలవంతం పెట్టేవాడు కాడు (లేక) వత్తిడి చేసేవాడు కాడు. అంతేకాదు, తిరుగుబాటు చేయువారికి అవిధేయులైనవారికి ఆయన క్షమాపణ అనుగ్రహించాడు, ఆయనకు కావలసింది విధేయత మరియు అంగీకార ఆత్మ.

కేవలం విధేయతయున్నంత మాత్రాన క్షమాపణ రాదు. దేవుని పక్షంగా ఉన్న షరతులు మాత్రమే మనం క్షమాపణ పొందుటకు ద్వారాలు తెరుస్తాయి. ఎవరైనా సరేవారు వారి హస్తాలు ఎంతో యిష్టంగా చాచి ఆ బహుమానాన్ని పొందాలి. దేవుని క్షమాపణకు మనం అర్హులం కాదు గాని, కేవలం మనం దాన్ని ఉన్నది ఉన్నట్లుగా స్వీకరించాలి. ఒక గొప్ప బహుమానాన్ని స్వంతగా సంపాదించుకోలేంగాని మనం దేవుని విధానంలో దాన్ని పొందగలం.

*ముగింపు.* సమస్తాన్ని సృజించిన సర్వశక్తిమంతుడైన దేవుడు తనను ఘనపరచడానికి ఒక జనాంగాన్ని సృష్టించుకున్నాడు, ఈ రోజు – క్షమాపణ అనే ప్రత్యేక బహుమానాన్ని తీసుకొనివస్తున్నాడు. దాన్ని వారికి ఏ రీతిగా అందించనున్నాడు? ఆయన ఒక వివాదం అనే విధానాన్ని అనుసరిసూ, దైవిక విధానమైన షరతుల ద్వారా అనుగ్రహిస్తున్నాడు.

ఆయన అదే విధముగా మనయొద్దకు వస్తున్నాడు. ఆయన తన కృపను మనం స్వీకరించాలని కోరుచున్నాడు (మత్తయి 11:28, 29); ఆయన సువార్త ద్వారా మనతో తన వివాదాన్ని కొనసాగిస్తున్నాడు (యోహాను 6:46); ఆయన రక్షణ బహుమానమును మనకు యిస్తున్నాడు (యోహాను 3:16); మరియు పరిస్థితులను చిత్రిస్తాడు (యోహాను 8:24; లూకా 13:3; రోమీయులకు 10:10; అపొస్తలుల కార్యములు 2:38).

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ ప్రవక్తలు ❖❖❖
### (1:30, 31)

యెషయావలె ఈ రోజున ఎవరైనా బోధించినట్టయితే అందరు అతని అంతుచూస్తారు. ఇదిగో మీరు తప్పుచేస్తున్నారు అని ఒకరి వైపు చూపించడానికి మనకెంతో ధైర్యముంటే చెప్పగలం, కాని యెషయా చెప్పిన విధానంతో మనం అలాచేయవలసియున్నది. ఈ ప్రవక్తలంతా వాస్తవానికి బోధకులు.

యెషయా దృఢమైన పదాలతో వివరించాడు. వాళ్ళు వినాలనుకున్న దానికంటె అధికమైన ఆమోదాన్ని కలిగించాడు.

భవిష్యత్తును గురించి చెప్పడానికి వాస్తవానికి వారి విధుల్లో చాలా చిన్నది. బోధించడమే వారి ముఖ్యమైన పని. ఉదాహరణకు యోనా ఫలానిది జరుగబోతుందని ఊహించియుండడు. అతని యొక్క ముఖ్యమైన విధినిర్వహణ ఏమనగా ప్రజలను పశ్చాత్తాపులను చేయడమే.

# పద పఠనము

**నీల్ ప్రయర్**

### ❖❖❖ "యావే సబోత్" ❖❖❖

**(1:9)**

"సబోత్" అనే మాట "సబ్బాతు" అనే మాట వల్ల కొంత గజిబిజిగా ఉంటుంది; కాని అది ఒక ప్రత్యేకమైన అర్థంకల్గిన ఒక నిండైన పదమది. *సబా* అనే పదం "సైన్యం" అనే అర్థమిస్తుంది, మరియు *ఓత్* అనునది బహుళ స్త్రీలింగంగా వ్యవహరిస్తుంది. 1:9లోని ఈ పదం "సైన్యములకధిపతియగు ప్రభువు" అని తరచుగా అనువాదం చేయబడినది.

ఈ పదం క్రొత్త నిబంధనలో రెండు పర్యాయాలు కనిపిస్తుంది, రోమీయులకు 9:29తో మరియు యాకోబు 5:4. రోమాలో మనకెదురవుతున్నది, యెషయాలో 1:9లో వున్నదున్నట్లుగా కనిపిస్తుంది. యాకోబు 5:4 యిలా అంటుంది,

> ఇదిగో మీ చేలు కోసిన పనివారికియ్యక, మీరు మోసముగా బిగపట్టిన కూలి మొఱ్ఱ పెట్టుచున్నది. మీ కోతవారి కేకలు సైన్యములకు అధిపతియగు **ప్రభువు** యొక్క చెవులలో చొచ్చియున్నవి.

మన దేవుడు క్రియాశీలి, నీతిన్యాయాలకు కర్త, పరలోక సైన్య సమూహాలకు ప్రభువైయున్నాడు. పరలోక వేలాది సైన్యసమూహాలకు ఆయన సేనాధిపతి. "యావే సాబోత్" అనేది ఎంతో ఆశ్చర్యం అచ్చెరువు కలుగుతుంది.